

# నవభూమి

# హైదరాబాద్

19 జూన్ ,2025 గురువారం| పేజీలు:9

www.epaper.navabhoomi.in


## బనకచర్ల పాపం

# కేసీఆర్‌దే

- చంద్రబాబుపైనా విమర్శలు చేసిన సీఎం రేవంత్
- కేంద్రంలో పలుకుబడి ఉందని అనుకోవద్దన్న సీఎం
- తెలంగాణలో ప్రాజెక్టులు కట్టుకుంటాం.ఎన్వోసీ ఇవ్వాలి
- బనకచర్లపై విపక్ష ఎంపీల భేటీ అనంతరం ప్రెస్ మీట్‌లో సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్-నవభూమిబ్యూరో

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబుపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో పలుకుబడి ఉందని అన్ని ప్రాజెక్టులకూ అనుమతులు వస్తాయని అనుకోవద్దని అన్నారు. ప్రధాని మోదీపై ఒత్తిడి తెచ్చి అనుమతులు తీసుకోవడం వల్ల అవి పూర్తి కావని ఎద్దేవా చేశారు. గోదావరి బేసిన్ లోని 968 టీఎంసీలు, కృష్ణా బేసిన్‌లోని 555 టీఎంసీలలో తెలంగాణలోని ప్రాజెక్టులు కట్టుకుంటామని.. ఇందుకు ఎన్‌ఓసీ ఇవ్వాలని సూచించారు. ఆ తర్వాత సముద్రంలోకి పోయే నీళ్లు ఏపీ తీసుకోవడానికి అభ్యంతరం ఏమీ లేదని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. బనకచర్లపై విపక్ష ఎంపీల భేటీ అనంతరం ప్రెస్ మీట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.

"ఏ అంశం వచ్చినా.. ఏ విషయం ప్రస్తావనకు వచ్చినా బీఆరెస్ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలా మాట్లాడారు. కోల్పోయాక ఎలా మాట్లాడుతున్నారో వివరించదలచుకున్నా. వాళ్ల సెంటిమెంట్ తో మళ్లీ పార్టీని బ్రతికించుకునే ప్రయత్నం చేస్తున్నారు. రైతాంగాన్ని కష్టాల నుంచి బయట పడేసేందుకు ఆనాడు కాంగ్రెస్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం. కేసీఆర్, హరీష్ సంపూర్ణ అవగాహనతో ప్రభుత్వానికి సహకరించినా, సూచనలు చేసినా స్వీకరిస్తాం. కానీ దురుద్దేశంతో రాజకీయ ప్రయోజనాల కోసం మాపై విమర్శలు చేస్తున్నారు" అని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

"21-9-2016 న ఢిల్లీ శ్రమ శక్తి భవన్ లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఆనాటి సాగునీరు మంత్రి హరీష్ రావు, ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొన్నారు. 8 పేజీల మీటింగ్ మినిట్స్ రికార్డు చేశారు. ఆ సమావేశంలో 3 వేల టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని కేసీఆర్ ప్రతిపాదన పెట్టారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాలని ఆ సమావేశంలోనే పునాది పడింది. ఈ మీటింగ్ మినిట్స్ హరీష్ రావు గారికి పంపిస్తా. 2019 వరకు ఇది రకరకాల కారణాలతో వాయిదాపడుతూ వచ్చింది. 2019లో ఆనాటి ఏపీ ముఖ్యమంత్రి జగన్ తో నాలుగుసార్లు సమావేశమై కేసీఆర్ రాయలసీమకు నీటి తరలిపునకు నిర్ణయం తీసుకున్నారు. ఆ సమావేశం వివరాలను ఆనాటి మంత్రులు ఈటెల రాజేందర్, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి వివరించారు" అని సీఎం రేవంత్ వెల్లడించారు.

రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని ఆనాడు కేసీఆర్ మాట్లాడారు. గోదావరి- బనకచర్ల విషయంలో 2016 లో కెసీఆర్, చంద్రబాబు మాట్లాడుకున్న అంశాల సాకుతో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ముందుకెళుతోంది. బేసిన్లు లేవు, భేషజాలు లేవు అని కేసీఆర్ ఆనాడు మాట్లాడారు. ఏపీ చేపట్టేది 200 టీఎంసీ ప్రాజెక్టు కాదు 300 టీఎంసీల కోసం. ఆనాడు కేసీఆర్ 400 టీఎంసీలు తీసుకోవచ్చని అంగీకరించారు. మేం వాదనలకు వెళ్లదల్చుకోలేదు.. అందుకే తెలంగాణకు నష్టం జరగొద్దని జల శక్తి మంత్రిత్వశాఖకు ఫిర్యాదు చేశాం. మా ప్రభుత్వం ఎక్కడా నిర్లక్ష్యం వహించలేదు. ఉన్నపళంగా హరీష్ బకెట్లో బురద తీసుకుని మాపై చల్లాలని ప్రయత్నిస్తున్నారు. హరీష్ గారు.. ఈ పాపానికి కారకుడు మీ మామనే. పాపాల భైరవులు మీరు కాంట్రాక్టర్ పెట్టిన సమావేశంలో కమీషన్‌లకు కక్కుర్తి పడి కుట్రలు చేశారు. ఇప్పుడు వాళ్ళు అధికారంలో లేరని ఆ బురద మాపై చల్లాలని చూస్తున్నారు

వీళ్ళు ఏనాడు తెలంగాణ ప్రయోజనాల కోసం పాటుపడలేదు. పాలమూరు జిల్లాల్లో మొదలైన ఏ ప్రాజెక్టును వీళ్లు పూర్తిచేయలేదు. పదేళ్లలో పెండింగ్ లోనున్న ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయలేదు తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టుతో గ్రావిటీతో సాగునీరు అందేది. కమిషన్ల కక్కుర్తితో లక్షకోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్టుతో లక్ష ఎకరాలకు కూడా సాగు నీరు అందివ్వలేదు. పదేళ్లు 2 లక్షల కోట్లు ఖర్చు చేస్తే తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులను గాలికి వదిలేశారు. వాళ్ల ఇల్లు నింపుకునేందుకు రాష్ట్రాన్ని దోచుకున్నారు. కానీ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు మేం ప్రయత్నం చేస్తున్నాం. మేం కష్టపడి ఎస్ఎల్బీసీ పనులు ప్రారంభిస్తే మనుషులు చనిపోతే వాళ్ళు పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఎక్కడ ఎవరు చనిపోయినా వాళ్ళ ముఖాల్లో పైశాచిక ఆనందం కనిపిస్తోంది. హరీష్ రావు హుందాగా వ్యవహరించాలి.. అబద్ధాలతో కాలం వెళ్లదీయొద్దు. ఇవాళ మేం నిజాలు బయటపెట్టాం.. తలకాయ ఎక్కడ పెట్టుకుంటారు?

సాగునీటి ప్రాజెక్టులు, మెట్రో విస్తరణ, రీజనల్ రింగురోడ్డు, మూసీ ప్రక్షాళన అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కలవొద్దా? మీరు నిధులు ఇస్తామంటే చెప్పండి మేం మీ ఫామ్ హౌస్ కే వస్తాం.. 50 వేల కోట్లు ఇవ్వండి.. ప్రభుత్వం తరపున బాండ్లు సమర్పిస్తాం. అబద్ధాలతో బతుకు సాగదీయొద్దు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం. ఈ విషయంలో మాకు ఎలాంటి శష-భిషలు లేవు.. సామ,దాన, దండోపాయాల్లో మొదటి దశలో ఉన్నాం. అందరినీ కలిసి సమస్యలను వివరిస్తాం.. అయినా న్యాయం జరగకపోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తాం. తెలంగాణ ప్రభుత్వం అన్ని ప్రక్రియలను అనుసరిస్తూ కేంద్రానికి సమస్యలను వివరిస్తోంది. చంద్రబాబు నాయుడి గారికి సూచన చేస్తున్నా.. కేంద్రంలో పలుకుబడి ఉందని ప్రాజెక్టులు పూర్తవుతాయను కుంటే మీ భ్రమ. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకునేందుకు మా ప్రణాళిక మాకుంది. చంద్రబాబు గారు... కేసీఆర్ చెప్పారని కాదు.. గోదావరి బేసిన్ లో 3వేల టీఎంసీలు మిగులు జలాలు ఉన్నాయని మీరు నమ్మితే 968 టీఎంసీలు వాడుకునేందుకు తెలంగాణకు సంపూర్ణ అనుమతులు ఇచ్చాక మీరు మిగులు జలాలు తీసుకోండి. కేసీఆర్ తెలంగాణకు చేసిన తీరని ద్రోహం వల్లే ఏపీకి నీళ్లు వెళుతున్నాయి.మేడిగడ్డ గుండెకాయ లాంటిది.. అది లేకపోతే ఆ ప్రాజెక్టు ఉన్నా ప్రయోజనం లేదన్నారు.

## రైతుల విషయంలో

# రాజీపడే ప్రసక్తే లేదు

- రాజకీయాల కన్నా రైతుల ప్రయోజనాలే ముఖ్యం
- తెలంగాణాకు గోదావరి, కృష్ణా నదులే ఆధారం
- తెలంగాణ రైతుల ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నాం
- బనకచర్ల ప్రాజెక్టుపై రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్
- అఖిలపక్ష ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్



హైదరాబాద్-నవభూమిబ్యూరో

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ఏ విధంగా ముందుకెళ్లాలో విపక్షాలతో చర్చించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాజకీయాల కన్నా రైతుల ప్రయోజనాలే ముఖ్యం అని పేర్కొన్నారు. తెలంగాణాకు గోదావరి, కృష్ణా నదులే ఆధారమని సీఎం రేవంత్ అన్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ఎంపీలకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజకీయాల కన్నా తెలంగాణ రైతుల ప్రయోజనాలకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై విపక్షాలతోనూ చర్చలు జరిపామని బనకచర్ల ప్రాజెక్ట్ పై ఎంపీలు తమ అభిప్రాయాలు చెప్పరని అన్నారు. తెలంగాణాకు గోదావరి, కృష్ణా నదులే ఆధారమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాజకీయంగా విభేదాలు ఉన్నా రైతుల ప్రయోజనాల కోసం పార్టీలన్నీ దీనిపై కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. మిగులు జలాలపై మొదట మాట్లాడింది కేసీఆరేనని సీఎం రేవంత్ అన్నారు. ఏటా 3వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని మాట్లాడారని గుర్తుచేశారు. 2019లో కేసీఆర్, జగన్ కలిసి ఇదే విషయంపై చర్చించుకున్నారని ఆనాడే గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును బీజం పడిందని సీఎం రేవంత్ అన్నారు. ఈ క్రమంలో సీఎం రాజకీయాలు మాట్లాడుతున్నారని విమర్శిస్తూ బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మీడియా సమావేశం నుంచి వాకౌట్ చేశారు. ఏపీ సర్కార్ నిర్మించనున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అఖిలపక్ష ఎంపీలకు ఇవాళ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ అనతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ సర్కార్ కేంద్రానికి ఫీజిబులిటీ నివేదిక సమర్పించిందన్నారు. రాష్ట్రంలోకి గోదావరి నది రెంజల్ మండలం కందకుర్తి వద్ద ప్రవేశిస్తుందని, రాష్ట్రంలో గోదావరిపై తొలి ప్రాజెక్టు అన్నారు. తుమ్మిడిహట్టి వద్ద 2007లో ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించారని ఈ ప్రాజెక్టులో భాగంగా 4 రిజర్వాయర్లు డిజైన్ చేశారని, 4 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చే లక్ష్యంతో రూపొందించారని వివరించారు.

## కేసీఆర్ దత్తత గ్రామం వాసాలమర్రిలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

3



# బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

## బోనాల పండుగ ఉత్సవాల ఏర్పాట్ల నిధులకోసం దరఖాస్తుల స్వీకరణ



**కుత్బుల్లాపూర్ - జూన్ 18:(నవభూమి ప్రతినిధి )** తెలంగాణలో విశేషమైన ఆధ్యాత్మిక ఉత్సవంగా బోనాల పండుగను ప్రతి ఏటా ప్రజలు భక్తిశ్రద్ధలతో,వైభవంగా నిర్వహిస్తున్నార ని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు అన్నారు. ఈ ఉత్సవాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అమ్మవారి ఆలయాలకు నిధులు మంజూరు చేస్తోందని ఆయన తెలిపారు.అర్హత రిజిస్ట్రేషన్ కలిగిన ఆలయ కమిటీలకు నిధుల కోసం దరఖాస్తులను ఈ నెల 25వ తేదీలోగా చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు1) కమిటీ లెటర్‌ప్యాడ్,2) బ్యాంక్ ఖాతా వివరాలు,3) సభ్యుల ఆధార్ కార్డు ప్రతులు,4) ఆలయానికి సంబంధించిన 3 ఫొటోలు ప్రతీ కాపీ పై కమిటీ స్టాంపు ముద్రించి జతపరచాలని సూచించారు. దరఖాస్తుల చివరి తేదీ 25 జూన్ వరకు

# పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ఎంపీ





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 18:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్ నిర్మాణం పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కు ఆహ్వానించడంతో సచివాలయానికి విచ్చేశారు.

# రేట్రీట్ కాలనీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూన్ 18:** 134 డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలిసి బుధవారం రిట్రీట్ కాలనీ లో వారి సమస్యలపై ఆరా తీశారు . ముఖ్యంగా నాలా మళ్లింపు చేయడానికి మున్సిపల్ అధికారులు పరిశీలించారు. ఈ మళ్లింపు వలన కాలనీవాసులకు ఇబ్బంది కలుగుతుందని రిటైర్డ్ కాలనీ మెయిన్ గేటు ముందుగా వెళ్తున్న నాలా నీ అక్రమ కట్టడం కూల్చ కుండా కాలనీ నుండి మళ్లింపు చేయడానికి అభ్యంతరం తెలిపారు. ఈ అక్రమ కట్టడంపై ఇదివరకే హైడ్రా, జోనల్ కమిషనర్ కు డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం సంవత్సరం క్రితం ఇవ్వడం జరిగిందని కాలనీవాసులు తెలియపరిచారు. శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సానుకూలంగా పరిష్కారం చేస్తానని కాలనీ వాసులకు భరోసా కల్పించారు. కాలనీవాసులు, బి సుదర్శన్ రెడ్డి , ఎం నరసింహ కిషన్రావు జనార్దన్ రెడ్డి స్థానిక నాయకులు యాదగిరి గౌడ్ సాజిద్ ప్రశాంత్, అధికారులు ఈ ఈ శ్రీకాంతి, ఈ ప్రశాంతి ఏఈ వరుణ్ దేవ్ తదితరులు పాల్గొన్నారు.






# పలు రహదారి అభివృద్ధి పనులకు శ్రీకారం

- జోనల్ కమిషనర్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ
- ఉషముళ్లపూడి కమాన్ నుండి గాజులరామారం వరకు100 ఫీట్ల రోడ్డు విస్తరణకు నాంది
- మరో మూడు కీలక రహదారుల విస్తరణ





**కూకట్‌పల్లి, జూన్ 18 (నవభూమి ప్రతినిధి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్ల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు పలు అభివృద్ధి చర్యలకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ బుధవారం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, డిప్యూటీ కమిషనర్ గంగాధర్, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులతో కలిసి విస్తృత పాదయాత్ర నిర్వహించారు.100 ఫీట్ల రోడ్డు విస్తరణకు నాంది...ఉషముళ్లపూడి కమాన్ నుండి గాజులరామారం వరకు ఎల్లమ్మబండ మీదుగా సాగుతున్న ప్రధాన రహదారిలో ట్రాఫిక్ భాద్యత అధికంగా ఉండటాన్ని దృష్టిలో పెట్టుకుని 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులకు అధికారులు శంకుస్థాపన చేశారు. పాదయాత్ర సందర్భంగా కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు స్వయంగా నడుచుకుంటూ వెళ్లిన గాంధీ మాట్లాడుతూ, ఈ రహదారి విస్తరణతో ప్రజలకు సమయం, ఇంధన వినియోగంలో మేలు జరగనున్నదని చెప్పారు. రోడ్డు విస్తరణలో అడ్డంగా ఉన్న విద్యుత్ స్థంభాలను తక్షణమే తొలగించాలని, అవసరమైన మార్గాలపై డివైడర్లు ఏర్పాటు చేసి సుందరీకరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.సర్వీస్ రోడ్డు పునరుద్ధరణకు చర్యలు...బాగ్ అమీర్ పెట్రోల్ బంక్ నుండి హైదర్‌నగర్ మహేంద్రా షోరూమ్ వరకు జాతీయ రహదారి పక్కనున్న సర్వీస్ రోడ్డు తక్షణమే పునరుద్ధరించాలని గాంధీ సూచించారు. రాత్రి సమయంలో తీవ్రంగా ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సర్వీస్ రోడ్డు పునరుద్ధరణతో ఉపశమనం లభిస్తుందని తెలిపారు.మరో మూడు కీలక రహదారుల విస్తరణ..మిత్ర హిల్స్ ఎన్టీఆర్ సర్కిల్: ట్రాఫిక్ నిత్యం నిలిచిపోయే స్థాయిలో ఉండటంతో ఈ మార్గంలో విస్తరణ పనులు వేగంగా చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు.లేక్ వ్యూ బార్, నవోదయ కాలనీ.. ప్రేమ్ సరోవార్ లింక్ రోడ్: కొత్త లింక్ రోడ్ నిర్మాణం చేపట్టి రవాణా సౌలభ్యం మెరుగుపరచాలని చెప్పారు. అదేవిధంగా విద్యుత్, పారిశుధ్య, టౌన్ ప్లానింగ్ విభాగాల మధ్య సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని సూచించారు.నాణ్యతపై రాజీ లేదు....విస్తరణ పనుల్లో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని పిఎసి చైర్మన్ ఆదేశించారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత జీవనం, మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని ఆయన తెలిపారు.అభివృద్ధే లక్ష్యం...శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలబెట్టాలన్నదే నా సంకల్పమన్నారు. ప్రతి చిన్న సమస్యపై స్పందిస్తానని, ప్రజలు నేరుగా నాకు తెలియజేస్తే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్ గణపతి, ఇంజినీరింగ్ అధికారులు ఈ ఈ గోవర్ధన్, ఏ ఇ రాజీవ్, శ్రావణి, నిఖిల్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు మహాదేవ్, రవికుమార్, గురువా రెడ్డి, ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన డి ఇ జనప్రియ, ఏ ఇ దయానంద్, ఏ డీ ఈ మధుకర్, ఏ ఇ కరణ్ కుమార్, స్ట్రీట్ లైట్స్ డీ ఈ స్వప్న, ఏ ఎం ఓ హెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక నాయకులు, కాలనీ వాసులు హాజరయ్యారు.

# అవుట్డోర్ అడ్వటైజ్మెంట్ పరిశ్రమకు ప్రాధాన్యత ఇవ్వాలి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 18:** మంగళవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రార్ధన బడ్జెట్పై జిఎస్టి 18 శాతంస్టీల్ ఆర్హెచ్ఎస్సి పెయింట్స్ ఫ్లెక్స్ ఎలక్ట్రికల్ మెటీరియల్ సిమెంట్ మరి ఇతర ముడి పదార్థాల కొనుగోలుకై జీఎస్టీ యూనిట్ కు అధిక విద్యుత్ ఛార్జీలు 13 రూపాయలు వసూలు చేస్తున్నారని కొత్త ఓడిన్ల అనుమతు ఇవ్వడం లేదు రికార్డుల ప్రకారం జిహెచ్ఎంసి పరిధిలో మొత్తం 2400 కోడింగ్లు ఉన్నాయి ఈ ఓడింగ్లపై ప్రచారం ద్వారా జిహెచ్ఎంసి కి 30 కోట్ల ఆదాయం సమకూర్చేదని ప్రకటన పనులు కాకుండా హెచ్ఎండిఏ వాటర్ వర్క్స్ పోలీస్ డిపార్ట్మెంట్ ప్రభుత్వ ఉద్యోగాల వంటి ప్రకటన ద్వారా ఏం చీరకు ఓడింగుల ఏర్పాటుపై ప్రాపర్ లీజుకు ఇవ్వడం ద్వారా జిహెచ్ఎంసి అదనంగా 10 కోట్ల ఆదాయం అర్జించేదని 2005 తర్వాత జిహెచ్ఎంసి పరిధిలో విస్తరించాయి కానీ ఇసుట్లో ప్రాంతాల్లో కొత్త ఓడింగుల ఏర్పాటు అనుమతులు జారీ చేయలేదని ఓఆర్ఆర్ వరకు విస్తరించిన పరిధుల వరకు అనుమతులు ఇచ్చి ఇప్పటికి ఇంచుమించు పదివేల ఓటింగ్ లు అందుబాటులో ఉండాలి వీటి ద్వారా ప్రభుత్వానికి ప్రకటన పన్ను ఆదాయం సుమారు 2050 కోట్ల నుంచి 300 కోట్ల వరకు రాబడి ఉండేదని ఆయన తెలిపారు ఓడింగుల ద్వారా ప్రభుత్వ ఆదాయం సున్నకు పడిపోయిందని, రిజిస్టర్ కానీ ఏజెన్సీలకు ఉపాధి లేకుండా పోయిందని ఆయన ఆరోపించారు ప్రభుత్వం నుంచి మేము ఆశించి ఆశిస్తున్నది ఏమిటంటే మాకు సమగ్ర ప్రకటన ద్వారా విధానం కావాలని అన్ని రకాల ఏజెన్సీలకు సమానంగా పరిగణించే పాలసీ ఉండాలని కోడింగ్ల పరిమాణం ఎత్తు పరిమితులు జనాభా వారి పన్నుల వసులు అన్ని టెండర్లు పారదశకంతో బహిరంగంగా ఉండాలి ఐదు సంవత్సరాలకు అనుమతులు ఇవ్వాలని ఏఎస్సి లకు వ్యాపార రుణాలు అందించాలని అన్ని అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు అవుట్డోర్ అడ్వటైజ్మెంట్ పరిశ్రమ చరిత్రకు ప్రాముఖ్యత ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా బ్రాండ్ విలువను జోడించేందుకు దుహదపడుతుందని అవుట్డోర్ మీడియాలో యూనిట్ 4 యూనిట్ స్ట్రక్చర్ కాంతి లివర్ లాలిపాప్ బోర్డులు పోల్బోర్డులు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఆర్చీలు ఫ్లై ఓవర్ గాంట్రి రోడ్డు ప్రవేశం ద్వారా స్వాగత తోరణాలు ఆటో ప్రకటనలు వాల్ పెయింటింగ్స్ బెలూన్ ప్రకటనలు బస్ షెల్టరు బస్సు యాడ్స్ మొబైల్ వ్యాన్ ప్రకటనలు ఎల్ఈడి డిస్ప్లే ట్రాఫిక్ గొడుగు ప్రజా వినియోగం వస్తువులపై ప్రకటనలు మాల్ బ్రాండింగ్లు ఉండాలని ఆయన కోరారు తెలంగాణలో సుమారు 600 అంతకంటే ఎక్కువ ఏజెన్సీలు ఉన్నాయని మూడు లక్షల పైగా ప్రజల అవుట్డోర్ పై ఆధారపడి జీవిస్తున్నారని వీరికి పరోక్షంగా జీవనోపాధి పొందుతున్నారని ప్రభుత్వం మరిన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు





## కార్మిక శాఖ ,బొగ్గు గనుల శాఖమంత్రి వివేక్ వెంకటస్వామి సచివాలయంలో బాధ్యతల స్వీకరణ



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 18:**కార్మిక, మైన్స్ శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి బుధవారం నాడుమధ్యాహ్నం 12.30 కు సచివాలయం లోని 2 అంతస్తు రూమ్ నెంబర్ 20 లో మీడియాతో . మాట్లాడారు.

## యూత్ కరేజ్ సేవా కార్యక్రమాలు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి** (ఎస్ వై సి) అధ్యక్షులు అదిల్ మాట్లాడుతూ... షాద్‌నగర్ యువతను ఏకతాటిపైకి తీసుకురావడం ద్వారా సమాజంలో సంఘీభావ భావనను ఏర్పరచేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఆదిల్ ఆధ్వర్యంలో ఏర్పాటైన షాద్నగర్ యూత్ కరేజ్ ద్వారా ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా వృథా ఆహారాన్ని సేకరించి, అవసరమైన వారికి పంచడం ద్వారా ఒకవైపు పర్యావరణ సమస్యను తగ్గిస్తూ, మరోవైపు మానవతా విలువలను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఆహార దానం ద్వారా మిగులు వనరులను ఉపయోగించుకుని పేదలకు భరోసా కలిగించగలిగితే అది మన సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఇకపోతే ఆదిల్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించిన విశేషులు, ఆయనకు మరిన్ని అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు. ఇకపై మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి, యువతకు ఆదర్శంగా నిలవాలని అధ్యక్షుడు ఆదిల్ వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ నాయకుడు సంజీవ్ కుమార్ జన్మదిన వేడుకలు

### అభినందించిన మైనంపల్లి హనుమంతరావు

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూన్ 19:** కాంగ్రెస్ కంటెస్టెంట్ కార్పొరేటర్ వెంకటాపురం డివిజన్ అభ్యర్థి డి ఎస్ సంజీవ్ కుమార్ జన్మదిన వేడుకలు ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలో కార్యకర్తల మధ్య ఘనంగా జరుపుకున్నారు ముఖ్యఅతిథిగా మైనంపల్లి హనుమంతరావు హాజరై ఆశీర్వాదాలు అందజేశారు కలకాలం సుఖశాంతులతో ప్రజల మధ్య ఉండి సేవలు అందించాలని ఆయన కోరారు కార్యకర్తలకు లంచ్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు హాజరైన వాళ్ళు నిమ్మ అశోక్ రెడ్డి లక్ష్మీకాంతరెడ్డి సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ భాస్కర్ కిట్టు రఘు శివ వీనస్ మేరీ పద్మ నిర్మల శకుంతల నాయుడు సరోజ గాయత్రి శశికళ తదితరులు పాల్గొన్నారు






### కేసీఆర్ దత్తత గ్రామం వాసాలమర్రిలో

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

◆ రేపు మంజూరు పత్రాలు అందజేయనున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 18:–** భువనగిరి జిల్లా వాసాలమర్రి గ్రామంలో ఇండ్ల నిర్మాణం పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలో మోసపోయిన ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. "వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు 2020 నవంబర్ 1న ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ ఆనాడు ప్రకటించారు. 2021 జూన్ 22న గ్రామసభ నిర్వహించి స్థానికులతో సహపంక్తి భోజనం చేశారు. బంగారు వాసాలమర్రిగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తానని హామీ ఇచ్చారు. కానీ వాస్తవంగా ఆరోజు నుంచి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయే 2023 డిసెంబర్ 7వ తేదీ వరకు వాసాలమర్రి వైపు కన్నెత్తి చూడలేదని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు.ఆయన ఫాంహౌస్‌కు వెళ్లడానికి రోడ్డు విస్తరణ కోసం రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లను కూల్చివేసి నిలువ నీడ లేకుండా చేశారు. ఆ బాధితులు ఇండ్లు కోల్పోయి తాత్కాలికంగా గుడిసెలు, టెంట్లు వేసుకొని కాలం వెళ్లదీస్తున్నారు. బంగారు వాసాలమర్రి దేవుడెరుగు.. ఉన్న ఇండ్లను కోల్పోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం అక్కున చేర్చుకుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి ఆదేశాల మేరకు వాసాలమర్రి గ్రామంలో సర్వే నిర్వహించి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులను గుర్తించడం జరిగింది.అర్హులైన 205 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం. ఇందుకు సంబంధించిన మంజూరు పత్రాలను గురువారం నాడు నేనే స్వయంగా వారికి అందజేస్తున్నాను. దేశానికి దశ దిశ చూపిస్తా అని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ దత్తత గ్రామ ప్రజలకు పంగనామాలు పెట్టారు. కొత్త ఇల్లు రాలేదు.. ఉన్న ఇల్లు పోయింది. ప్రజల అవసరాలను ఆశలను వారి రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకున్నారని చెప్పడానికి వాసాలమర్రి గ్రామమే ఒక నిదర్శనం" అని అన్నారు.నేడు క్షేత్రస్థాయిలో పర్యటన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం నాడు రెండు జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బండ సోమారం, సూర్యాపేట జిల్లా మోతే మండలంలోని విభలాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించనున్నారు.అర్హులైన 205 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం. ఇందుకు సంబంధించిన మంజూరు పత్రాలను గురువారం నాడు నేనే స్వయంగా వారికి అందజేస్తున్నాను. దేశానికి దశ దిశ చూపిస్తా అని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ దత్తత గ్రామ ప్రజలకు పంగనామాలు పెట్టారు. కొత్త ఇల్లు రాలేదు.. ఉన్న ఇల్లు పోయింది. ప్రజల అవసరాలను ఆశలను వారి రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకున్నారని చెప్పడానికి వాసాలమర్రి గ్రామమే ఒక నిదర్శనం" అని అన్నారు.నేడు క్షేత్రస్థాయిలో పర్యటన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం నాడు రెండు జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బండ సోమారం, సూర్యాపేట జిల్లా మోతే మండలంలోని విభలాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించనున్నారు.

### బనకచర్లపై సచివాలయంలో అఖిలపక్ష ఎంపీలతో భేటీలో

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 18:** మా ప్రభుత్వానికి తెలంగాణ రైతాంగ ప్రయోజనాలే ముఖ్యం రాజకీయాలకు అతీతంగా రైతుల ప్రయోజనాలు ఎజెండాగా మనం ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది.ఆ దిశగా మనందరం కలిసి పనిచేయాలి రాజకీయ లబ్ది కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయలేదు రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఈ సమావేశం ఏర్పాటు చేశాం తెలంగాణ ఏర్పడిన తరువాత కేంద్రప్రభుత్వం 21-9-2016 అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసింది.ఆ సమావేశంలో మొట్టమొదట గోదావరిపై 3 వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని ఆనాటి సీఎం కెసీఆర్ ప్రతిపాదన ఇచ్చారు.ఆ సమావేశంలో హరీష్ రావుగారు కూడా పాల్గొన్నారు.మళ్లీ 13 ఆగస్టు 2019 లో రాయలసీమను రతనాల సీమ చేస్తామని ఆనాటి తెలంగాణ సీఎం కెసీఆర్ ప్రకటించారుగోదావరి జలాలలను రాయలసీమకు తరలించాలని కెసిఆర్, జగన్ ప్రగతి భవన్ లో నాలుగుసార్లు సమావేశమయి నిర్ణయం తీసుకున్నారు.ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ వివరాలను ఆనాటి మంత్రులు ఈటెల రాజేందర్ , బుగ్గన రాజేంద్ర ప్రసాద్ ప్రెస్ మీట్ పెట్టి వెల్లడించారు.ఈ మీటింగ్ మినిట్స్ ను రిఫరెన్స్ గా చూపి ఆంధ్రప్రదేశ్ తెలంగాణకు బనకచర్లను గుదిబండగా మార్చే ప్రయత్నం చేస్తోంది.ఇందుకు సమబంధించి అఫీషియల్ డాక్యుమెంట్స్ మీకు అందించడానికి సిద్ధంగా ఉన్నాం.బనకచర్ల అంశంపై పార్లమెంట్ సమావేశాల్లో ప్రధానితో సహా అందరి అపాయింట్మెంట్ తీసుకుని కలిసి తెలంగాణ సమస్యలను వివరిస్తాం.పొలిటికల్ ఫైట్ లో న్యాయం జరగకపోతే లీగల్ ఫైట్ చేద్దాం.ఈ విషయంలో మనందరం కలిసికట్టుగా ముందుకు వెళతాం.

## ఆగష్టు 19 నుంచి 22 వరకు తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు




**కుత్బుల్లాపూర్- జూన్ 18:(నవభూమి ప్రతినిధి)** మండల కౌన్సిల్ సమావేశం సిపిఐ మాజీ కౌన్సిలర్ నర్సయ్య అధ్యక్షతన పొట్లూరి నాగేశ్వరరావు భవన్ ఏఐటీయూసీ కార్యాలయం షాపూర్నగర్లోజరపడంజరిగిందిఈసమావేశమునకు ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ సమితి సభ్యులు ఎండి యూసుఫ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారంలోని మహారాజా గార్డెన్‌లో ఆగస్టు 19నుండి 22 వరకు నిర్వహించు కుంటున్నామని ముఖ్యంగా బోపోరాటం చేసి గురుమూర్తినగర్ నుండి రావినారాయణరెడ్డి నగర్ వరకు వందల ఎకరాల ఇండ్ల స్థలాలు పంచిన చరిత్ర భారతకమునిస్ట్ పార్టీది అని నిత్యం ప్రజా సమస్యలపై అధికారులను నిలదీసి మంచినీటి సమస్య,వీధి లైట్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వంటి మౌలిక సమస్యలపై పోరాటాలు చేసిన నాయకులున్న ప్రాంతం రాష్ట్ర మహాసభలను అందరము ఒక ఛాలెంజ్ గా తీసుకొని విజయవంతం చేయగలరని అందుకు ప్రతి శాఖా సభ్యుడు ముందుండి నడవాలని ఇంటింటికి ప్రచార కరపత్రం చేరవేసి మహాసభల ప్రాధాన్యతతెలుపాలనిపిలుపునివ్వడం జరిగిందిసిపిఐ మండల కార్యదర్శి . స్వామి మాట్లాడుతూ ప్రతి శాఖ కమిటీలు వేసుకొని దళములు ఏర్పరచుకొని కళాకారులతో వ్యాపార సముదాయాలు, మార్కెట్లో, ప్రతి ఇంటికి పోయి విరాళములు సేకరించి కార్యక్రమమును విజయవంతం చేసుకుందామని అన్నారు ఈ సమావేశంలో మండల సహాయకార్యదర్శి హరినాథరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, వెంకటేష్, మండల కోశాధికారి సదానంద్, శాఖా కార్యదర్శులు వెంకటేష్,మధుసూదన్ రెడ్డి ,వీరస్వామి , నర్సయ్య, ప్రజానాట్యమండలి నాయకులు ప్రవీణ్సంతోష్రెడ్డి,నరసింహారెడ్డి, ఇమామ్, ముసలయ,జంబూ, శ్రీను,సాయిలు,చంద్రయ్య,పాల్గొనడం జరిగింది

## పేద,బడుగు,బలహీన వర్గాలకు ఆశాజ్యోతి

### సిఎంఆర్ఎఫ్ పథకం : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్,- జూన్ 18:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని సూరారం 129వ డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీకి చెందిన శ్రీ రామచందర్ గారు, వయసు - 57, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతుండగా, మెరుగైన వైద్య చికిత్స కోసం వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శ్రీ కె.పి.వివేకానంద్ గారిని సంప్రదించారు. ప్రజా సంక్షేమాన్ని ప్రథమ ప్రాముఖ్యతగా తీసుకున్న ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి సిఃఆర్ ఎఫ్ ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించగా, ఈరోజు స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఎల్.ఓ.సి.చెక్కును లబ్ధిదారుడు రామచందర్ కుటుంబానికి చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %-% అవసరమైన, అర్హులైన ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలనే లక్ష్యంతో సి.ఎం.ఆర్.ఎఫ్. పథకం అమలవుతోందని, నిత్యం ప్రజల పక్షాన నిలబడి పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే నాయకుడు మా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని, అర్హులైన ప్రతీ ఒక్క నిరుపేద సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎండీ సిద్దిక్, నాయకులు చెక్కా సురేష్, హెచ్.ఎ.ఎల్. బషీర్ తదితరులు పాల్గొన్నారు

## రైతుల ఖాతాల్లోకి భరోసా నిధులు

**మేడ్చల్-నవభూమి బ్యూరో:** తొలకరి కంటె తొందరగా రైతు భరోసాతో రైతుల ఖాతాల్లోకి నిధులు అందించి రైతుల ముఖాల్లో సంతోషాన్ని చూస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అన్నారు. బుధవారం రైతు భరోసా పథకం ద్వారా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో 4291 మంది రైతుల ఖాతాల్లో 2.57 కోట్లు జమ అయిన సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రైతుల ముఖాల్లో సంతోషం కోసం రాష్ట్ర ప్రభుత్వం యాసంగి సీజన్ కంటె ముందుగానే రైతుల ఖాతల్లో నిధులు జమ చేయడం రైతుల మంచి భవిష్యత్తుకు మచ్చు తునక అన్నారు. విడతల వారిగా రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు పడతాయని, వ్యవసాయానికి పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వము రైతు భరోసా నిధులు అందించడం పై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి అభిమానుల అభినందనల పర్వం

**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, జూన్ 18:** రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన గడ్డం వివేక్ వెంకటస్వామికి అభిమానుల నుండి కార్యకర్తల నుండి అధికారుల నుండి అభినందనలు పరువం కొనసాగింది .బుధవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రెండవ అంతస్థులో పదవీ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అభిమానులు కార్యకర్తలు నాయకులు అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు



### ఊరికో బస్సు.. ఇంటికో దీపం నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వాలు

# అభివృద్ధికి బాటలు వేశాయి

- మహిళల 186 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలకు ఆర్థిక శాఖ 6,210 కోట్లు చెల్లించింది
- మహిళలతో బ్యాటరీ బస్సులు కొనుగోలు చేయించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం
- మధిర బస్‌స్టాండ్ శంకుస్థాపన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 18:** ఊరికో బస్సు, ఇంటికో దీపం పేరిట నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి కాలం నుంచి రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు వేసామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలో 10 కోట్లతో నిర్మించనున్న బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, 10 కొత్త బస్సుల ప్రారంభం అనంతరం ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు.ఊరికో బస్సు నినాదంతో రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని, కరెంటు లేని ఇల్లు ఉండదని ఇంటికో దీపం పేరుతో ప్రతి ఇంట్లో విద్యుత్ వెలుగులు విరజిమ్మలనేది కాంగ్రెస్ ప్రభుత్వాల సిద్ధాంతం అన్నారు. నేటి వరకు ఈ విధానాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నాం అన్నారు.గత పది సంవత్సరాలపాటు అధికారంలో ఉన్నవారు ఆర్టీసీని నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ తక్కువ ధరతో సామాన్యునికి రవాణా సౌకర్యం కల్పించే ఎర్ర బస్సును, ఆర్టీసీని నిలదొక్కుకునేలా ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది అన్నారు. నిజంగా ప్రజల పట్ల నిబద్ధత, ఆలోచన ఉన్నవారే ఈ తరహా ఆలోచన చేస్తారు అన్నారు. ఆర్టీసీని లాభాల బాట పట్టించేందుకు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ నిత్యం కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం అభినందించారు. ఏమైపోతుందో అనుకున్న ఆర్టీసీని ప్రజా ప్రభుత్వం లాభాల బాట పట్టించిందని, జనాభాలో సగభాగమైన మహిళలను గౌరవించుకునేందుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామన్నారు. రాష్ట్రంలోని మహిళలు. ఒక మూల నుంచి మరో మూలకు బడి, గుడి, ఆసుపత్రి, మహిళా కూలీలు పొలాలకు వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది అన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అరగంటలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం అన్నారు.ఇప్పటివరకు రాష్ట్రంలో మహిళలకు 186 కోట్ల జీరో టికెట్లు జారీ చేయగా 6,250 కోట్లు ఆర్థిక శాఖ ఆర్టీసీకి చెల్లించాల్సి ఉండగా ఇందులో ఇప్పటికే 6,210 కోట్ల రూపాయలు ఆర్టీసీకి చెల్లించాం అన్నారు.మహిళల ఉచిత ప్రయాణాలతో ఆర్టీసీ బస్సులు నిండుగా పూర్తి సామర్థ్యంతో రాష్ట్రంలో తిరుగుతున్నాయి అన్నారు.ఆర్టీసీకి ఆదాయం కల్పించడంతోపాటు మహిళలను మహాలక్ష్మి లుగా గౌరవించుకుంటున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు.మారుతున్న కాలానికి అనుగుణంగా బస్సులు, బస్టాండ్లు ఆధునికీకరణ జరుగుతున్నాయని తెలిపారు. మధిర బస్టాండ్ పరిసరాల్లో నీళ్లు నిలబడుతున్నాయని చెప్పగానే రవాణా శాఖ మంత్రి నివేదిక తెప్పించుకొని ఆర్టీసీ బోర్డులో ప్రవేశపెట్టి పది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ కు మధిర నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. అత్యాధునిక వసతుల తో, నాణ్యతతో మధిర బస్టాండ్ పనులు త్వరితగతిన పూర్తి కావాలని డిప్యూటీ సీఎం అన్నారు. మధిర లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ







పనులు జరుగుతున్నాయి, ఆర్టీసీ డిపో డ్రైనేజీని అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. మధిర నియోజకవర్గ అభివృద్ధికి బస్టాండ్ ఆయూ పట్టు అన్నారు.బ్యాటరీతో నడిచే 600 బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చాం, రాబోయే రోజుల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకుల నుంచి లింకేజీ ఇప్పించి, బస్సులు కొనుగోలు చేయించి, ఆ బస్సులను ఆర్టీసీకి లీజుకు ఇప్పించి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆర్టీసీ సంస్థ భవనాలపై సోలార్ ఉత్పత్తికి రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసుకొని సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామికి శుభాకాంక్షలు తెలిపిన శ్రీధర్ పటేల్

**కూకట్‌పల్లి, జూన్18 (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర మైన్స్, కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకటస్వామి కి రాష్ట్ర కాంగ్రెస్ నేత ఉనుకొండ శ్రీధర్ పటేల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ పటేల్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిస్వార్థంగా కృషి చేస్తానని, వాటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నా వంతు బాధ్యతను నెరవేర్చుతానని తెలిపారు. కార్మికుల సంక్షేమమే తన ప్రాధాన్యతగా పేర్కొన్నారు.



## కెపిహెచ్బి కాలనీల రిజిస్ట్రేషన్లకు హై లెవెల్ కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి



**కూకట్‌పల్లి, జూన్ 18 (నవభూమి ప్రతినిధి):** కూకట్పల్లి నియోజకవర్గం లో నెలకొన్న గృహ సముదాయాల రిజిస్ట్రేషన్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డిని, హౌసింగ్ బోర్డు ఎండి గౌతమ్‌ను బుధవారం విడివిడిగా కలిసి కోరారు. కేపీహెచ్‌బీ కాలనీలోని అనేక గృహ సముదాయాల రిజిస్ట్రేషన్లు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక నివాసితుల సౌకర్యార్థం వీటిని వెంటనే పూర్తి చేయాలని సూచించారు. దీనికి సంబంధించి ఒక హై లెవెల్ కమిటీని నియమించాలని మంత్రిని కోరారు. 630 అల్పాదాయ వర్గాల గృహాలు, 270 సంపూర్ణ గృహాలు, హిందూ ప్రాజెక్టులోని విల్లాలు, మంజీరా ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లు చిన్న చిన్న సాంకేతిక కారణాలతో ఆగిపోయాయని పేర్కొన్నారు. జేఎన్టీయూ పక్కన ఉన్న సాయి నగర్ ప్లాట్లు, చిడ్కో ప్రాజెక్టుకు సంబంధించిన అంశాల్లోనూ తక్షణ నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని రమేష్ మంత్రికి వినతి చేశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రికి వినతిపత్రం సమర్పించగా, మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు జారీ చేసినట్లు బండి రమేష్ తెలిపారు.

## విద్యతోనే విద్యార్థులకు భవిష్యత్

### కలెక్టర్ మిక్కిలేని మను చౌదరి



**కుత్బుల్లాపూర్ - జూన్ 18బీ(నవభూమి ప్రతినిధి)** కృషి, పట్టుదల, క్రమశిక్షణే మీ విజయానికి కారణమని, పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఇదే స్ఫూర్తితో చదువుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరివిద్యార్థులకబోధించమేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి ఆకస్మికంగా జిల్లాలోని బాచుపల్లి, బౌరంపేట్ లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరు నేరుగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ స్కూల్ లో అన్ని సౌకర్యాలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కలెక్టరుకు బదులిస్తూ స్కూల్ లో స్పోర్ట్స్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఎగుడుదిగుడుగా ఉన్న గ్రౌండును లెవల్ చేయించాలని అడిగారు. విద్యార్థులు అడిగిన అంశాలను తప్పకుండా పూర్తి చేస్తామని కలెక్టరు తెలిపారు. స్కూలుకు అవసరమైన అంశాలతో నివేదిక తయారు చేసి తనకు అందించాలని స్కూలు ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. గతంలోనే అదనపు గదుల కొరకు నివేదిక పంపామని ప్రిన్సిపల్ తెలుపగా మళ్లీ నోటు పెట్టండి అవసరమైన వసతులను కల్పిస్తామని కలెక్టరు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు లను పంపిణీ చేసిన ఎంపి ఈటెల రాజేందర్

**కుత్బుల్లాపూర్-నవభూమి:** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేతుల మీదుగా సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.




## జర్నలిస్టు కుటుంబానికి టీడబ్ల్యూజేఎఫ్ నేతల పరామర్శ

◆ రూ.35 వేలు ఆర్థిక సహాయం అందజేత



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి,జూన్ 18:**అనారోగ్యంతో ఇటీవల మరణించిన సీనియర్ జర్నలిస్టు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యుడు పెంటూకర్ శ్రీనివాస్ కుటుంబాన్ని సొసైటీ అధ్యక్షుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ లు మంగళవారం పరామర్శించారు. మల్కాజ్ గిరిలోని వారి ఇంటికి వెళ్లి శ్రీనివాస్ భార్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబాకి ఆర్థిక సహాయం కింద మామిడి సోమయ్యతో పాటు సొసైటీ ఉపాధ్యక్షుడు పిల్లి రాంచందర్, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, పలువురు సొసైటీ సభ్యులు చేసిన 35 వేల రూపాయలను మామిడి సోమయ్య.. దివంగత శ్రీనివాస్ భార్య అర్చనకు అందజేశారు. దాదాపు పాతికేళ్ళుగా వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా పని చేసిన శ్రీనివాస్ ఆర్థికంగా ఏ మాత్రం ఎదగక పోగా..పైగా ఒక పత్రిక నడిపేందుకు పెట్టుబడి కోసం, కుటుంబ పోషణ, పిల్లల చదువుల కోసం సొంతింటిని అమ్ముకోవడం బాధాకరమని మామిడి సోమయ్య అన్నారు. భార్య, ఉన్నత చదువులు చదువుకుంటున్న ఇద్దరు కూతుళ్ళతో కలిసి పదహారేండ్లుగా కిరాయి ఇంట్లో ఉంటున్నారని తెలిపారు. జర్నలిజం వృత్తిని నమ్ముకుని ఏళ్ళతరబడి జర్నలిస్టుగా పనిచేస్తున్న శ్రీనివాస్ లాంటి అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేక ఆర్థికంగా అత్యంత ధీనస్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు ప్రభుత్వం గానీ, అటు యాజమాన్యాలు గానీ జర్నలిస్టుల సంక్షేమ పట్ల ఎంత మాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదని అన్నారు. చనిపోయిన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం కొన్నేళ్ల నుంచి ఇస్తున్న లక్ష రూపాయల సహాయమే నేటికీ ఇస్తున్నారని, ఈ సహాయాన్ని కనీసం 10 లక్షలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసి ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.

## పార్క్ సిమ్మింగ్ పూల్‌ని అభివృద్ధి చేయాలి

◆ స్వామి వివేకానంద పార్కుగా నామకరణ చేయాలి





**కుత్బుల్లాపూర్ - జూన్ 18:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్లో సర్వేనెంబర్ 178,179 నందు ప్రగతి స్కూల్ ఆనుకొని మూడు ఎకరాల పార్క్ లో ప్రగతి స్కూలు అక్రమ పార్కింగ్ మరియు పార్కులో కన్స్ట్రక్షన్ మెటీరియల్ డంపింగ్ స్కూల్ ప్లే గ్రౌండ్ గా ఉపయోగించుకోవడం పార్కులో అక్రమ నిర్మాణం స్కూల్ డ్రైవర్స్ నివాసం మరియు పార్క్ స్థలంలో క్లీనింగ్ ముఖ్యంగా దాదాపు కోటి రూపాయలు ఖర్చుపెట్టి స్విమ్మింగ్ పూల్నిర్మాణంచేసినపట్టించుకోకపోవడం వల్ల పాక్షికంగా ధ్వంసం కావడంపై తక్షణమే మరమ్మత్తులు చేయించి ప్రజావాడకంలోకి తేవాలని, గతంలో పలుమార్లు ఫిర్యాదు చేసి ధర్నాలు చేసిన ఫలితం అనుకున్న స్థాయిలో లేకపోవడంపై మళ్లీ ఈరోజు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో పార్కు సమస్యలపై నిరసన తెలుపడం కాకుండా, కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్ళగా అధికారులను పంపించి గేట్లను తాళం వేయించడమే కాకుండా అక్రమ పార్కింగ్ తీసివేశారు. అంత కాకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు సిమ్మింగ్ పూల్ పార్క్ స్థలంలో చేయవలసిన అన్ని పనులు పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ పార్కు పేరుకు మాత్రమే ఉన్నదని మరియు పార్క్ ని ప్రగతి స్కూల్ సొంత ఆస్తిలాగా వాడుకోవడం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వాకింగ్ ట్రాక్ మరియు స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసిన వాడకంలోకి తేలేకపోవడం వల్ల మళ్లీ మరమ్మతులకు రావడం పై గతంలో పలుమార్లు మున్సిపల్ కమిషనర్లు ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం అంతంత ఉండేది అంతేకాకుండా అధికారుల నిర్లక్ష్యం వల్ల పదే పదే పార్కుని ప్రైవేట్ వ్యక్తులు పార్కింగ్/ పాఠశాల ఇతర అవసరాలకు వాడుకోవడం పై కమిషనర్ను నిలదీయగా, అధికారులను పంపించి పార్కింగ్ చేసిన ప్రగతి స్కూల్ వెహికల్ ఖాళీ చేస్తామని, భవిష్యత్తులో పెట్టమని అంతే కాకుండా పార్క్ గేట్ కి తాళాలు వేయడం జరిగింది. ఈ పార్క్ కి "స్వామి వివేకానంద" పార్కుగా పేరు పెట్టాలని పార్కులో పూర్తిగా శుభ్రం చేసి ప్రజా అందుబాటులోకి తేవాలని, అంతేకాకుండా దాదాపు కోటి.రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన లిసిమ్మింగ్ పూల్ ని మరమ్మతులు చేసి ప్రజా వినియోగంలోకి తేవాలని, అంతేకాకుండా పార్కులో అక్రమ నిర్మాణం కూల్చివేసి పార్కును అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు,ముఖేష్,ఎల్ల స్వామి, అశోక్, దశరథ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులతో అవగాహన ర్యాలీ

**కుత్బుల్లాపూర్ – జూన్ 18:(నవభూమి ప్రతినిధి)** 100 రోజుల కార్యక్రమం జూన్ నుండి సెప్టెంబర్ 9 తేది వరకు ఒక మార్పు – అభివృద్ధికి మలుపు"అనే నినాదంతో పలు సామూహిక పర్యావరణ కార్యక్రమాలను విజయవంతంగానిర్వహించనైనది. వృక్షారోపణ కార్యక్రమాలు: పచ్చదనం పెంపొందించడానికి, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పెద్ద ఎత్తున వృక్షారోపణ చేపట్టబడింది. హోమ్ కంపోస్టింగ్ పై అవగాహన కార్యక్రమాలు: విద్యార్థులకు ఇంట్లోనే వంటగది వ్యర్థాలను వినియోగించి కంపోస్ట్ తయారు చేయడం గురించి తెలియజేయనైనది. విద్యార్థులతో అవగాహన ర్యాలీ: తడి పొడి చెత్త వేరు చేయాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ,విద్యార్థులతో కలిసి అవగాహనర్యాలీనిర్వహించారు. వ్యాసరచన పోటీలు: విద్యార్థుల్లో శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, పౌర బాధ్యతపై చర్చను ప్రోత్సహించేందుకు పాఠశాలల్లో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో స్వయం సహాయ సంఘాల సభ్యులు ,ఎస్ హెచ్ జీఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది నిజాంపేట్ పౌరులు పాల్గొన్నారు.

## పేదోడి గుండె చప్పుడుకు ప్రతిరూపం బీజేపీ జెండా

### బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్-నవభూమి:** మేడ్చల్ నియోజకవర్గం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం రోజున పేద వర్గాల ఇళ్ల నిర్మాణాల కూల్చివేతపై సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ..కాప్రా మండల రెవెన్యూ అధికారులు హుటాహుటిన శత్రుదేశాలపై శత్రుఘ్నులను ప్రయోగించిన విధంగా బుల్డోజర్లతో విద్యాంగులు వికలాంగులు బక్కచిక్కిన పేదోళ్ళ ఇళ్లను కూల్చడం దుర్మార్గం..నిస్సహాయుల మీద గూడు కోసం నిరంతరం శ్రమించే పేదల మీద రాబందు చర్యలు చేపట్టే అధికారాలు అదే జవహర్ నగర్ లోని సర్వే నంబర్లు 476 మరియు 501 లోని మొత్తం ఏడు ఎకరాలకు పైచిలుకు ప్రభుత్వ స్థలాన్ని గత పాలక వర్గంలోని పెద్దలు కబ్జాలు విలాస కార్యకలాపాలకు నిర్మించిన స్విమ్మింగ్ పూల్ వంటి నిర్మాణాలను కూల్చే దమ్ము మాత్రం లేదు..తప్పు జరుగుతున్నపుడు అలసత్వం మొద్దు నిద్రను ప్రదర్శించి నోటరీ మరియు అన్ని రకాల అనుమతులు ఇచ్చే సమయంలో ఎందుకు ఆపే ప్రయత్నం చేయరు..పెదలను మోసం చేస్తూ వారికి ప్రభుత్వ స్థలాలను అంటగట్టి కోట్లకు పడగలెత్తిన అధికార పార్టీల్లో కొనసాగే భూ భకాసురలను ముందే కట్టడి ఎందుకు చేయరు. తమ చేతిలో ఉన్న బ్రహ్మాస్త్రం వంటి రెవెన్యూ రికవరి వంటి చట్టాల అమలుకు ధైర్యం లేదా.. అక్రమార్కుల ఆస్తులను ఎందుకు జప్తు చేయరు. మొద్దు నిద్రను ప్రదర్శించే మున్సిపల్ శాఖపై రెండు రోజుల క్రితమే రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం మొట్టికాయలు వేసింది. జవహర్ నగర్ కూల్చివేతలపై అధికారులను ప్రశ్నిస్తే ఒక్కొక్కరు ఒక్కొక్క పొంతనలేని సమాధానం,దాటవేతవైఖరినిప్రదర్శించారు...కొత్తగా నిర్మాణాలు చేసిన వాటిని మాత్రమే కూచివేస్తున్నట్టు చెప్పిన అధికారులు 20 సంవత్సరాలుగా నిర్మానుష్య ప్రదేశంగా ఉన్న ప్రాంతంలో నివాసం ఏర్పరుచుకున్న వాటిని కూల్చి వేయడంహేయనీయం...బాధ్యతాయుత పదవుల్లో నిష్పక్షపాతంగా ఉండాల్సిన వారు గుడ్డెద్దు చేనులో పడ్డట్టు అధికారాన్ని చెలాయిస్తే తప్పక న్యాయస్థానాల బోనులో నిలబెట్టి కడిగేసే ప్రయత్నం చేస్తాం.





### పర్యావరణ పరిరక్షణకై

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**కుత్బుల్లాపూర్ – జూన్ 18:(నవ భూమి ప్రతినిధి)** 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఈరోజు మున్సిపల్ ఆఫీస్ నందు మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ వేస్ట్ పిక్కర్స్ ప్రొఫైలింగ్ క్యాంపు చెత్త వేరుకునే వారికి నిర్వహించినారు, వారందరికీ నమస్తే స్కీం కింద ఆయుష్మాన్ హెల్త్ కార్డులను ఇష్యూ చేయడం జరిగింది, అదేవిధంగా దుండిగల్ వార్డ్ ఆఫీసు నందు కళా జాతర ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది, ఒక మార్పు అభివృద్ధికి మలుపు నినాదంతో అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఇంటి నందే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చేసి మీ ఇంటికి వచ్చే స్వచ్ఛత ఆటోకి అందించాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేయవద్దని అలా వేసిన వారిపైన జరిమానా విధిస్తామని, మున్సిపల్ స్వచ్ఛ ఆటో నుంచి వచ్చి చెత్తను మున్సిపల్ డంపింగ్ యార్డ్ వద్ద ఉన్నటువంటి డి ఆర్ సి సి వద్ద తడి చెత్త పొడి చెత్తగా వేరుచేసి తడి చెత్తను కంపోస్ట్ చేయడం జరుగుతుంది పొడి చెత్తను రీసైక్లింగ్ కి పంపియడం జరుగుతుంది, మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు వర్షాకాలంలో భాగంగా ముందస్తుగా శుభ్రపరచాలని, దోమల వ్యాప్తి చెందకుండా ముందుగా యాంటీ లార్వా మందును నీళ్లు నిలువ ఉన్న ప్రదేశాలలో చల్లాలని అదే విధంగా సాయంత్రం వేళలో ఫాగింగ్ చేయాలని, ప్రతి ఒక్కరూ శ్రమదానంలో భాగంగా మున్సిపల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా అందరూ మొక్కలు నాటాలని, మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి పబ్లిక్ టాయిలెట్లు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని, అదేవిధంగా మున్సిపల్ రోడ్స్ డ్రైనేజీలు రిపేర్లు చేయాలని వివరించినారు, ఈ కార్యక్రమం లో స్వచ్ఛ సర్వేక్షన్ నమస్తే ప్రోగ్రాం ఆఫీసర్ మల్లేష్ మున్సిపల్ ఇంజనీర్ సురేందర్ నాయక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్ ,వార్డ్ ఆఫీసర్లు మెప్మా మహిళ గ్రూప్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు









## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

### మంచాల మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ

**ఇబ్రహీంపట్నం, జూన్ 18 (నవభూమి ప్రతినిధి):** విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మంచాల మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మమల్లేష్ అన్నారు. మంచాల మండలంలోని ఎల్లమ్మ తండా యుపిఎస్ పాఠశాలను బుధవారం ఆమె తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా జయమ్మ మల్లేష్ మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అన్నారు. నాణ్యమైన ఆహారాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో అందించాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ , ఉపాధ్యాయురాలు లలిత, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.





### వివేక్ వెంకటస్వామికి

## శుభాకాంక్షల వెల్లువ

### మంత్రిని కలిసిన చిల్కానగర్ మాల సంఘం ప్రతినిధులు



**ఉప్పల్, నవభూమి, జూన్ 18:** సచివాలయంలో బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మాత్యులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన చెన్నూరు శాసన సభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం, చిల్కానగర్ డివిజన్ చెందిన మాల సంఘం ప్రతినిధులు మంత్రికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస శేఖర్, నీరుడు అంజన్ కుమార్, కోంద్ర లింగస్వామి, నీరుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

### మాల సంక్షేమ సంఘం కొత్త కమిటీకి శుభాకాంక్షల వెల్లువ

**ఉప్పల్, నవభూమి, జూన్ 18:**నూతనంగా కొలువుదీరిన చిల్కానగర్ మాల సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర నాయకులు నీరుడు అంజన్ కుమార్, కోంద్ర లింగస్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు మాస శేఖర్, ప్రధాన కార్యదర్శి, మంచినీళ్ళ శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ అనుముల వీర, కోశాధికారి కోంద్ర కనకరాజు లను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అభివృద్ధి, మాలల చైతన్యం కోసం పాటుపడాలని నూతన కార్యవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కోంద్ర రాములు, పొడిశెట్టి కృష్ణ, వడ్డెపల్లి వెంకటేష్, బైలిక మహేందర్ కే.రవికుమార్, మహేందర్,



## మేడ్చల్ బీజేపీ నూతన కమిటీని అభినందించిన ఎంపి ఈటల రాజేందర్



**మేడ్చల్ - జూన్ 18:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మేడ్చల్ మున్సిపల్ బీజేపీ కమిటీ ని మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సన్మానించారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లామాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి,ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,కమిటీ సభ్యులు జాకట ప్రేమ్ దాస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి , మైసరి రాజు, సర్వేశ్వర రెడ్డి, ఉపాధ్యక్షులు బండి విష్ణు గౌడ్, సురేందర్ రెడ్డి, సాయికుమార్, డీ.నవీన్ కుమార్,ధాత్రిక లక్ష్మణ్ కోశాధికారి ఉపేందర్ గుప్తా, కార్యవర్గ సభ్యులు దోసడి రామచంద్ర రెడ్డి,దగ్గు రాజు, పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చేయలేని బీజేపీ నాయకులు విమర్శలు చేసే అర్హత లేదు




**కూకట్‌పల్లి, జూన్ 18, నవభూమి ప్రతినిధి :** తెలంగాణ ప్రజలు చెల్లించే పన్నుల ద్వారా వచ్చిన ఆదాయంలో కొంత భాగాన్ని కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకే తిరిగి ఇవ్వడం తెలిసిందేనని, ఈ విషయాన్ని కేంద్ర మంత్రివర్యులు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తెలుసుకోవాలని కూకట్‌పల్లి యువ కాంగ్రెస్ నాయకుడు గాదె శివచౌదరి సూచించారు.తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించడం లేదని, ఆ విషయాన్ని పార్లమెంటులో బండి సంజయ్ ప్రశ్నించాలని కోరారు. మీరు తెలంగాణలో సన్న బియ్యం పథకం కేంద్ర సహాయంతోనో లేదో ప్రశ్నించకండి. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా కూడా సన్న బియ్యం పంపిణీ జరగడం లేదు. ఇది బీజేపీకి చెందిన రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం కాదా? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో మాత్రం రేవంత్ రెడ్డి గారి అద్వర్యం కాంగ్రెస్ సర్కారు సన్న బియ్యం పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఇది పేదలపై గల ప్రేమను, సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతను చూపించే ఉదాహరణ.అన్నారు. బీజేపీ నాయకులు ఇలాంటి ధైర్యవంతమైన నిర్ణయాలు తీసుకోలేకపోతే, కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం అనవసరం అన్నారు. మీరు మేమే పంచుతున్నాం అని చెప్పడమే కాదు.. నిజంగా పంచగల గుణం ఉండాలన్నారు. మాటలు కాదు.. చేతల్లో విశ్వాసం ఉండాలి అంటూ బీజేపీపై శివ చౌదరి విమర్శలు గుప్పించారు.

# మల్లంపేట్ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

## : బిజెపి అధ్యక్షులు పీ కృష్ణారెడ్డి

- గంటల తరబడి ట్రాఫిక్ సమస్యతో వాహనదారులకు తప్పని ఇబ్బందులు
- పార్కింగ్ గేట్లు తెరిపించాలి





**కుత్బుల్లాపూర్ - జూన్ 18:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ గ్రామం లో నెలకొన్న ట్రాఫిక్ కు స్వస్తి పలకాలని దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ తరపున హెచ్ఎడిఎ హైడ్రా మున్సిపల్ అధికారులను ఎన్నో సార్లు ప్రత్యక్షంగా కోరినా సమస్య తీరలేదు మీడియా ద్వారా తెలియజేస్తామ్మల్లంపేట రోడ్డు దాదాపు రెండు గంటల నుంచి ట్రాఫిక్ జామ్ తో కష్టాలు పడుతున్న ప్రజలు అంబులెన్స్లకు ఇబ్బందులు జరుగుతోంది కాలేజీకి వెళ్లే స్టూడెంట్ కు బాధలు తప్పవా అనివాపోయారు. ప్రణీత్ ఆంటీలియ రోడ్డు తీసినట్లైతే గేట్ ఓపెన్ చేయిస్తే దాదాపు మల్లంపేట్ బాచుపల్లి కాజిపల్లి బొల్లారం బౌరంపేట్ చుట్టుపక్క వెంచర్లన్నిటికి ఓపెన్ చేసినట్లయితే మల్లంపేట రోడ్డు ట్రాఫిక్ జాములు తగ్గుతాయి వేరే రోడ్లన్నీ గేట్లు ఓపెన్ చేస్తున్నారు. ఈ ట్రాఫిక్ సమస్యల మీద ఇప్పటికే ఎన్నో సార్లు బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి,ఉపాధ్యక్షులు ఎంబరి ఆంజినేయులు, అతీష్ బాబు గతంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి మున్సిపల్,హఛ్డిఎంఠకార్యాలయాలలో కూడా పిర్యాదులు చేయడం జరిగింది ఇది అందరి ప్రజల సమస్య తొందరగా ప్రణీత్ గేట్ ఓపెన్ చేయాలని కోరుకుంటున్నాను ప్రణీత్ సంస్థలు అన్ని గేటెడ్ కమ్యూనిటీలన్ని బాచుపల్లి లో రోడ్లపైనే పార్కింగ్లో పెట్టుకుంటూ గేట్లు మూసేస్తూ వాళ్ల బండ్లకు మాత్రమే గేట్లు తెరుస్తారు మిగతా బండ్ల గేట్లు ఓపెన్ చేయరు ప్రణీత్గేటెడ్కమ్యూనిటీ అనేది బాచుపల్లిలో అధికారులుక్కసపరిశీలించినట్లయితే అన్ని గేట్లు ఓపెన్ చేసినట్లయితే ప్రజల ఇబ్బంది పోతది ఈ యొక్క గేట్లు ఓపెన్ చేయగలరని హెఎండిఎ , హైడ్రా, మున్సిపల్ అధికారులను కోరుచున్నాము

# యథేచ్ఛగా అక్రమ షెడ్ నిర్మాణం

- పేరుకు కార్ల షెడ్.. కార్లను ముందుపెట్టి వెనుక వైపు అక్రమ షెడ్ నిర్మాణం
- చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- ఆర్ఎల్ నగర్ ప్రధాన రహదారి ప్రక్కన అక్రమ షెడ్ నిర్మాణం
- ముద్దునిద్రలో నాగారం మున్సిపల్ కమిషనర్





**నాగారం,జూన్ 18,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధి నాగారం నుంచి రాంపల్లి కి వెళ్లే ఆర్ఎల్ నగర్ ప్రధాన రహదారి ఆనుకొని అక్రమంగా షెడ్ నిర్మాణాలు. అక్రమార్కులు ధర్జాగా రాత్రికి రాత్రి అక్రమ షెడ్ నిర్మాణం చేస్తుంటే అధికారులు ఎంచేస్తున్నారనేది అంతుచిక్కడం లేదు? మున్సిపల్ ఆదాయంను సమకూర్చే విభాగంలోని టౌన్ ప్లానింగ్ ప్రథమ పాత్ర పోషిస్తుంటే... అక్రమ నిర్మాణాలతో ఖజానాకు గండిపడుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారనేది అంతుచిక్కని ప్రశ్నలు? ఈ క్రమంలో చూస్తే అక్రమాలకు అడ్డాగా మారిన నాగారం మున్సిపల్ . వివరాల్లోకి నాగారం నుంచి రాంపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి ఆనుకొని అనుమతులను ధిక్కరించి ఏకంగా పట్టబగులే అక్రమ షెడ్ నిర్మాణంతోపాటు కమర్షియల్ షెటర్లు నిర్మిస్తున్న.. పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.నాగారం మున్సిపల్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ షెడ్లు నిర్మాణాలు.. ఈ అక్రమ షెడ్ నిర్మాణాల పై గతంలో ఎన్నోసార్లు కథనాల రూపంలో ప్రచురించిన సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవరించడం ఎంతవరకు సమంజసం? ఈ అక్రమ షెడ్ నిర్మాణంతోపాటు కమర్షియల్ షెటర్ల నిర్మాణాల పై తక్షణమే సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నాయి.

# విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు..!

- ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు,పంపిణీ చేసిన ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి
- ప్రతిభకు పేదరికం అడ్డు కాదు
- ప్రజా ప్రభుత్వంలో ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధన



**ఉప్పల్ -నవభూమి:** విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఏదైనా సాధించాలనుకుంటే అది చదువుతో మాత్రమే సాధ్యమవుతుందన్నారు.ఉప్పల్ లోని శాంతినగర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు.అదేవిధంగా పాఠశాలకు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయులకు సహకరించిన తల్లిదండ్రులను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అభినందించారు,గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించి సర్వనాశనం చేసిందని ఈ సందర్భంగా కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు,దుస్తులను పాఠశాలకు చేరాయన్నారు. విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టిన ప్రత్యేక దృష్టికి నిదర్శనమన్నారు.ఉప్పల్ లో పేద విద్యార్థులకు భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా అందరి సహాయ సహకారాలతో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మౌలిక వసతులు అందుతున్నాయని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు భోజనం,విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పోటీతత్వం ఉంటుందని ప్రైవేటు బడులను ప్రైవేటు పాఠశాలల వైపు కన్నెత్తి చూడకుండా ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు రావాలని సూచించారు.ఈకార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు జోషి,డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్,లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,ప్రేమ్, అలుగుల అనిల్ కుమార్, అల్వాల్ భాస్కర్,జనగాం రామకృష్ణ,అనిత,రుతమాం,సుశీల,ఉమ,బల్మల,నాగారం వెంకటేష్, కుశంగుల సతీష్ ముదిరాజ్, వెంకటేష్ సెట్,ప్రశాంత్ రెడ్డి, బజార్ నవీన్ గౌడ్, బొడిగె మల్లేష్,మోహన్,వంశి గౌడ్, ఇతరులు పాల్గొన్నారు,

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:**మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని నరసింహనగర్ కాలనీలలో 7.50 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తీ స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకి డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ వేణుగోపాల్,కాలనీ ప్రెసిడెంట్ అరుణ్,రంగు ప్రసాద్,భానురి రాకేష్,విక్రమ్,వేణు గౌడ్,రామానుజం, మనీష్,శ్యామ్,ఐలవేని రాజు, వాసుచారి,నరసింహ గౌడ్, సాయి గౌడ్,సతీష్,వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి,నవీన్ రెడ్డి,కాలనీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

**మేడ్చల్ - జూన్ 18:(నవభూమి ప్రతినిధి)** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ 11కేవీ, గోద్రెజ్ 11 కేవీ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమం ఉన్నందున ఈ ఫీడర్ల కింద మూడు గంటల పాటు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు గుండ్ల పోచంపల్లి విద్యుత్ శాఖ ఏఈ కే విజయకుమార్ తెలిపారు. కళ్ళ కోయ 11 కేవీ ఫీడర్ కింద ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, గోద్రెజ్ 11 కెవి లీడర్ కింద మధ్యాహ్నం ఒంటిగంట నుండి నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని ఏఈ తెలిపారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే ప్రాంతాలు.. కండ్లకోయ, కళ్ళకోయ గ్రామము, రైల్వే ట్రాక్ రోడ్డు, సుతారిగూడ, గోద్రెజ్ లైన్. ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏ ఈ కే. విజయ్ కుమార్ తెలిపారు

## 19న జెఎన్టీయూహెచ్, జర్మన్ విశ్వవిద్యాలయాల మధ్య ప్రతిష్ఠాత్మక ఒప్పందం

**కూకట్పల్లి, జూన్ 18, నవభూమి ప్రతినిధి :** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జెఎన్టీయూహెచ్), జర్మనీలోని రెండు ప్రతిష్ఠాత్మక సంస్థలతో అంతర్జాతీయ విద్యా ఒప్పందం చేసుకుంటోంది. ఈ నెల 19న (గురువారం) జరగనున్న ఎం ఓ యు సమావేశానికి ముందు మంగళవారం యూనివర్సిటీ మీడియాకు ఆహ్వానం పంపింది. ఈ ఒప్పందం నాలెడ్జ్ ఫౌండేషన్ రియాల్టిజెన్ యూనివర్సిటీ, జర్మనీ, యూనివర్సిటీ ఆఫ్ కసిల్ జర్మనీ తో కలిసి ఐదు సంవత్సరాల అంతర్జాతీయ ఇంటిగ్రేటెడ్ బ్యాచిలర్ మాస్టర్ ప్రోగ్రామ్ నిర్వహించేందుకు ఉద్దేశించబడిందని తెలియజేశారు. ఈ మేరకు జూన్ 19 ఉదయం 11:30 గంటలకు కూకట్పల్లి జెఎన్టీయూహెచ్ పరిధిలోని గోల్డెన్ జూబ్లీ సెమినార్ హాల్ లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానంతరం భోజనం ఏర్పాటు చేసినట్టు యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.



# నరమేధానికి స్వస్తి పలకాలి

- దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్
- ఆపరేషన్ కగార్‌ను ఆపాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో
- జూన్ 23న ఛలో రాజ్ భవన్ కార్యక్రమ గోడ పత్రిక విడుదల
- ఏఐవైఎఫ్ డిల్లీ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర






**హైదరాబాద్ - జూన్18:(నవభూమి ప్రతినిధి)** మావోయిస్టులతో శాంతి చర్చలు జరపకుండా ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనులను, మావోయిస్టులను హతమారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ, నరమేధానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను హిమాయత్ నగర్ లోని సత్య నారాయణ రెడ్డి భవన్లో జరిగిన పత్రికా సమావేశంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలి మాట్లాడుతూ ఒకవైపు ప్రజలు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, మావోయిస్టులు కేంద్రంతో చర్చలు జరుపుతాం, శాంతియుతంగా సమస్యను పరిష్కరిద్దాం, ఆయుధాల విషయాన్ని కూడా చర్చిద్దామంటూ కేంద్ర ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేశారనీ, లేఖలు రాశారని గుర్తు చేశారు. అయినా కేంద్ర ప్రభుత్వం మూర?ంగా మావోయిస్టులను, గిరిజనులను కాల్చి చంపే నరహంతక చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. చత్తీస్ ఘడ్ అడవుల్లో కార్పొరేట్ సంస్థలకు అక్కడ ఉండే బొగ్గు, ఇనుము,సున్నపురాయి, డోల మైట్, బాక్సైట్ ఖనిజ సంపాదనంతా ధారాదత్తం చేయడానికి ఆటంకంగా ఉన్నది, కాబట్టి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు.పాలకులు అనుసరిస్తున్న విధానాలతో దేశం ఒక విచిత్రమైన సంక్షోభంలోకి పడిపోయిందన్నారు. దండకారణ్యం నెత్తురోడుతోందని, విప్లవోద్యమం అణిచివేతే లక్ష్యంగా సాగుతున్న ఆపరేషన్ కగార్ ఆదివాసీ హననానికి కారణం అవుతున్నదని అన్నారు. కార్పొరేట్ దోపిడీని వ్యతిరేకిస్తున్న ఆదివాసీ సమాజానికి అండగా ఉన్న విప్లవోద్యమాన్ని నిర్మూలించడం ద్వారానే పెట్టుబడిదారుల ప్రయోజనాలు కాపాడగలమన్న భావనతో మోడీ ప్రభుత్వం దేశ ప్రజలపై యుద్ధం చేస్తున్నదని చెప్పారు. ఈ మారణ హెూమానికి అర్థవంతమైన పరిష్కారం వెతకాలనే ఉద్దేశంతో శాంతి చర్చలు జరపాలని ప్రజాస్వామిక వాదులు ప్రతిపాదనను ముందుకు తెచ్చారని తెలిపారు. దేశవ్యాప్తంగా దీనిపై చర్చ జరుగుతున్నా ఖాతరు చేయని కేంద్ర ప్రభుత్వం యుద్ధ బీభత్సాన్ని సృష్టిస్తున్నదన్నారు. ఒకవైపు విప్లవ పార్టీ చర్చలకు సిద్ధమని, కాల్పుల విరమణ పాటిస్తామని ప్రకటించినా ప్రభుత్వం మాత్రం తుపాకీతోనే పరిష్కరిస్తామనడం అమానవీయం అన్నారు. ఇది మావోయిస్టుల సమస్య కాదని, ఆదివాసులదీ, ప్రజలదని తెలిపారు. ఆటవీ ప్రాంతాల్లో సంపదను.. కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం ఆదివాసులకు అండగా నిలబడుతున్న మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం ప్రకటించడం రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాయడమేనని అన్నారు. లక్షలాదిమంది భద్రతా బలగాలను మోహరించి వాయుసేనకు చెందిన హెలికాప్టర్లు డ్రోన్లు, బాంబులతో ఆదివాసీలపై అంతర్యుద్ధాన్ని చేస్తున్నాయని, అంతర్యుద్ధం ప్రకటిస్తే అంతర్జాతీయ న్యాయ సూత్రాలను పాటించాల్సి ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా మావోయిస్టులతో చర్చల ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించి శాంతియుత వాతావరణానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా లిఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్‌లి కేంద్రహెూంశాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చ్ 26 వరకు మావోయిస్టులను అంతం చేస్తానని ప్రకటించారని, ఈ ప్రకటనను ప్రజలు జాగరూకతతో గమనించాలని మార్చ్ 26వ తేదీన శ్రీరామనవమి వున్నదని, మతాలు, కులాలు మధ్య విభజన విచ్చిన్న రాజకీయాలకు తెరలేపడమే బీజేపీ ప్రధాన ధ్యేయమని వారు అన్నారు. ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూన్ 23న అడవుల్లోని ఖనిజ సంపదను, వనరులను కార్పొరేట్లకు దోచిపెట్టే “ఆపరేషన్ కగార్”ను ఆపాలని,ఆదివాసీలపై దమనకాండను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ఛలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు ప్రకటించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి యువజన సంఘ నేతలు పెద్ద ఎత్తున హాజరుకానున్నట్లు వారుతెలిపారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. బాలకృష్ణ, సల్మాన్ బేగ్ రాష్ట్ర సమితి సభ్యులు షేక్ మహమూద్,మాజీద్ అలీ ఖాన్, మోసిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# అసలైన సన్యాసులు కేసీఆర్ కుటుంబమే: శ్రీరంగం

- 650 మందికి పైగా రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేశారు
- ఫోన్ టాపింగ్ తో ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేసి ప్రైవసీ హక్కును హరించారు
- లొట్టపీసు కేసులకు బావ, బామ్మర్దులు ఎందుకు భయపడుతున్నారు

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం**



**కూకట్పల్లి, జూన్ 18 (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణలో అసలైన సన్యాసులు కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులేనని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్ర విమర్శలు చేశారు. బుధవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఫార్ములా ఈ కార్ రేసులో అవినీతి బట్టబయలై, ప్రశ్నలు ఎదురవుతుంటే కేటీఆర్ ఇప్పుడు ఎన్నికలు పెడితే బాగుంటుంది, జైలుకైనా సిద్ధమే అంటూ బుకాయిస్తున్నారని విమర్శించారు. ఏసీబీ అధికారులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఫార్ములా ఈ స్కాంలో అడ్డంగా బుక్కయ్యారని ఆరోపించారు. నువ్వు ఏ స్వాతంత్ర్య సమరయోధుడివి? కేసులు వేస్తే అవి లొట్టపీసు కేసులంటావా? అయితే ఇప్పుడు బావ, బామ్మర్దులు లొట్టపీసు కేసులకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ఇకపై కేటీఆర్‌ను లొట్టపీసు కేటీఆర్ అని పిలవాలని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం 15 రోజుల్లో 618 మంది నేతల ఫోన్లు ట్యాప్ చేశారని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి అని, ప్రైవసీ హక్కును హరించిన చర్యగా ఆయన పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయకుండా...ఓటమి భయంతో రాజకీయ కుట్రలు చేశారన్నారు. ఇప్పుడు ప్రజలు మీ బుద్ధి పై తీర్పు ఇచ్చేశారని విమర్శలు గుప్పించారు.కేసీఆర్ కుటుంబ పాలనను రాచరికాన్ని తలపించేలా ఉందని వ్యాఖ్యానించిన డా. సత్యం...2023 ఎన్నికలకు ముందు 650 మందికి పైగా రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేశారని ఆరోపించారు. ఫోన్ ట్యాప్ చేయించింది ప్రతిపక్షాలకు చెందిన వారినే కాకుండా, తమ పార్టీ మహిళా నేతల వ్యక్తిగత సంభాషణలు కూడా విన్నారంటూ ఆరోపించారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అధికార దుర్వినియోగానికి కేసీఆర్ కుటుంబం పాల్పడిందని వ్యాఖ్యానించారు.

# రాష్ట్రమంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసిన నిరుద్యోగ కళాకారులు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 18:** హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ని వారి నివాసంలో కలిసిన తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధిలో ఉద్యోగాల సాధనలో భాగంగా మంత్రికి వినతిపత్రం ఇచ్చి కళాకారుల బాధ ఆవేదనను ఆల్బమ్ లో ఫోటోలను చూసి వారు ఎంతగానో చెలించిపోయారు తక్షణమే కళాకారుల కు న్యాయం చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారి పిఏ ను ఆదేశించారు. సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జవ్వాజి ప్రవీణ్ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి పేరాల యాదగిరి, కొంద్ర కుమార్,సంయుక్త కార్యదర్శి ఇనుముల రవి, సోషల్ మీడియా ఇంచార్జ్ , కొండుకూరి రాజు,ప్రచార కమిటీ సభ్యులు ఎండి హైమద్, బానోతు నర్మద, దత్తు ,వెంకీ ,సిద్దు, గణేష్, గూడాల సత్యనారాయణ, సాంస్కృతిక విభాగం మోతే రమేష్, దబ్బేట పుష్పలత,



### ఉప్పల్‌లో జర్నలిస్టు సురేష్ సంస్మరణ

# సభలో పాల్గొన్న ఎమ్మెల్యే,పార్లమెంట్ ఇంచార్జ్

◆ జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కృషి చేయాలి ◆ జర్నలిస్టుకు అండగా ఉంటా :రాగిడి లక్ష్మారెడ్డి

◆ ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ఉప్పల్ - నవభూమి:** ఆకస్మికంగా మృతి చెందిన జర్నలిస్టు మాదిరాజు సురేష్ సంస్మరణ సభకు పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు హాజరయ్యారు. బుధవారం ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉప్పల్లోని కేకేఆర్ గార్డెన్‌లో నిర్వహించిన సంస్మరణ సభకు ప్రముఖులు హాజరై జర్నలిస్టుగా సురేష్ చేసిన సేవలను కొనియాడారు. సురేష్ తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని ఆయన కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరితో కలిసిమెలిసి ఉండే జర్నలిస్టు సురేష్ మృతిని ఎవరు జీర్ణించుకోలేక పోతున్నారని , ఉప్పల్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సురేష్ చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వము కృషి చేయాలని సూచించారు. సురేష్ కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానన్నారు. సురేష్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్ట్ సురేష్ ఎంతో చురుకుగా ఉండేవాడని కొనియాడారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ నిర్మాణంలో తాను ఎంతో సహకరించాలని, అదేవిధంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సురేష్ కూడా ఎంతో చొరవ చూపే వారని గుర్తు చేశారు. జర్నలిస్టులు దుర్భరమైన ఆర్థిక పరిస్థితుల్లో తమ జీవనాన్ని నెట్టుకు రావడం బాధ కలిగిస్తుందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి జర్నలిస్టు సురేష్ కుటుంబానికి రూ. 1 లక్ష ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి , నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు లు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు నాయకులకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషిని అభినందించారు. జర్నలిస్టులకు అండగా ఉండాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని వారు గుర్తు చేశారు. ఈ సంస్మరణ సభకు సురేష్ సతీమణి మమత, కూతురు తో పాటు కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సంస్మరణ సభకు ఉప్పల్ గ్రామ ప్రముఖుడు బండి నరసింహారెడ్డి, నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జన్ శేకర్, మేకల మధుసూదన్ రెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, అన్య బాలకృష్ణ, ఏ. మోహన్ రెడ్డి, పిల్లి నాగరాజు, కొండల్




రెడ్డి, పల్లె నర్సింగరావు, పిట్టల నరేష్, ఈరెల్లి రవీందర్ రెడ్డి, కే జగన్, కిరణ్ , నిరంజన్ , పంగ మహేందర్ రెడ్డి, తెలంగాణ సంపత్, సుధాకర్ శెట్టి, చర్ల సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్ టిపి నాయకురాలు కల్పనా గాయత్రి, సిపిఎం నాయకులు ఎర్రం శ్రీనివాస్, వినోద, ఊర్మిళ , మేడ్చల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమా గౌరీ,ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఉప్పల్ తహసిల్దార్ వాణిరెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ సునీల్, మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**జర్నలిస్టుల నివాళి...**మీడియా అకాడ నుంచి ఆర్థిక సహాయం : టి యు డబ్ల్యు జే ఆకస్మికంగా మృతి చెందిన ప్రజా దర్బార్ పత్రిక రిపోర్టర్ మాదిరాజు సురేష్ జ్ఞాపకార్థం ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కేకేఆర్ గార్డెన్ లో నిర్వహించిన సంస్మరణ సభలో జర్నలిస్టులు నివాళు లర్పించారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోత వెంకటరెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్, కార్యదర్శి దొంతుల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సురేష్ కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వ మీడియా అకాడమీ నుంచి రావాల్సిన ఆర్థిక సహాయాన్ని సాధ్యమైనంత త్వరలో వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టు సురేష్ పనిచేసిన ప్రజా దర్బార్ పత్రిక యాజమాన్యం, ఎడిటర్ బొంగులూరి వేణుగోపాల్ శర్మ తన సంస్థ నుంచి రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని సురేష్ కుటుంబానికి అందజేశారు. జర్నలిస్టు సురేష్ సంస్మరణ సభ ను విజయవంతం చేయడంలో కృషిచేసిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యులందరినీ టీయూడబ్ల్యూజే నాయకులు అభినందించారు.

# వర్షాకాలంలో ఆర్ అండ్ బి అధికారులు అప్రమత్తంగా ఉండాలి

◆ జిల్లా హెడ్ క్వార్టర్‌లో అందుబాటులో ఉంటూ క్షేత్ర స్థాయిలో రోజువారీ పర్యవేక్షణ చేయాలి

◆ పెండింగ్ రోడ్డు ప్యాచ్ వర్క్‌లపై ఆరా తీసిన మంత్రి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 18:** మిగిలిన రోడ్ల ప్యాచ్ వర్క్ లు వెంటనే పూర్తి చేయాలి వాడుకలో ఉన్న కల్వర్టులు, బ్రిడ్జిలు,ఆర్వోబి,ఆర్ యుబి ల పనితీరును సైట్ విజిటింగ్ చేసి పరిశీలించండి నిర్మాణంలో ఉన్న వాటి ప్రోగ్రెస్ తో పాటు వాడుకలో ఉన్న వాటి వివరాలతో వారంలోపు పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేయండి కేజీ వీల్స్ ట్రాక్టర్స్ ఎలాంటి జాగ్రత్త చర్యలు చేపట్టకుండా రోడ్ల పై తిరిగితే రోడ్లు దెబ్బతింటాయి పంటల సాగు సీజన్ కాబట్టి కేజీ వీల్స్ ట్రాక్టర్స్ రోడ్ల పై తిరుగేటప్పుడు జాగ్రత్తలు పాటించేలా యజమానులకు,రైతులకు అవగాహన కల్పించాలి "మంచి రోడ్లు - అభివృద్ధికి చిహ్నాలు" నినాదం తో ముందుకెళ్లాలి జిల్లా కేంద్రం నుండి గ్రామ స్థాయి వరకు దీనిపై పంచాయతీ రాజ్,రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు వెంటనే చేపట్టండి- అధికారులకు రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశం?:వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఆర్ అండ్ బి అధికారులు క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ లో ఆర్ అండ్ బి శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..గత అనుభవాల దృష్ట్యా వర్షాకాలం లో ఆర్ అండ్ బి అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉంటూ క్షేత్ర స్థాయిలో రోజువారీ పర్యవేక్షణ చేయాలనీ సూచించారు. రాష్ట్ర స్థాయిలో చీఫ్ ఇంజనీర్లు, జిల్లాల్లో సూపరిండెంట్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, క్షేత్ర స్థాయి ఇంజనీర్ల తో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ భారీ వర్షాలు,వరదల వల్ల రోడ్ల కనెక్టివిటీ కి ఎక్కడా ఇబ్బంది రాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వరదల వల్ల డ్యామేజ్ అయిన రోడ్లు వెంటనే రీ స్టోర్ చేసేందుకు వీలుగా సాండ్ బ్యాగ్స్, సిమెంట్ బ్యాగ్స్ ఏ.ఈ స్థాయిలో అందుబాటులో ఉండే ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే నదులు వాగులు వద్ద బ్రిడ్జిలు, కల్వర్టులు పై ప్రజా రవాణాకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,అందుకు అనుగుణంగా జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ సెంటర్ లు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రధాన కార్యాలయ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేయాలని సూచించారు. వెంటనే సమస్య పరిష్కారం అయ్యేలా రాష్ట్ర స్థాయిలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గతంలో ఏర్పడిన గుంతల రోడ్లు పూడ్చేందుకు ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు చర్యలు చేపట్టామని,ఇంకా పెండింగ్ లో ఉన్న రోడ్డు ప్యాచ్ వర్క్ లపై అధికారులను ఆరా తీశారు. దినపత్రికల్లో వచ్చిన వార్తా కథనాల అంశాల్ని ప్రస్తావించి ఆయా రోడ్ల పరిస్థితి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ అండ్ బి స్టేట్ రోడ్స్ కు సంబంధించి మొత్తం 1214 గుంతలు ఏర్పడి 2488 కి.మీ రోడ్డు పాక్షికంగా దెబ్బతిందని, 2186 కి.మీ రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తయ్యాయని,ఇంకా 302 కి.మీ రోడ్డు మరమ్మత్తు ల పనులు కొనసాగుతున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. మిగిలిన రోడ్ల ప్యాచ్ వర్క్ లు వెంటనే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. అట్లాగే వాడుకలో ఉన్న కల్వర్టులు, బ్రిడ్జిలు,ఆర్వోబి,ఆర్ యుబి ల పనితీరును సైట్ విజిటింగ్ చేసి పరిశీలించాలని సూచించారు. నిరంతర రాకపోకలు ఉండే నదులు,వాగుల మార్గాల్లోని కల్వర్టులు, బ్రిడ్జిలు,రోడ్ల పై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వాటి ప్రోగ్రెస్ తో పాటు వాడుకలో ఉన్న వాటి నాణ్యతకు సంబంధించిన వివరాలతో వారంలోపు పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా స్టేట్ రోడ్స్ ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో కేజీ వీల్స్ ట్రాక్టర్స్ ఎలాంటి జాగ్రత్త చర్యలు చేపట్టకుండా రోడ్ల పై తిరిగితే రోడ్లు దెబ్బతింటాయి. ఇప్పుడు పంటల సాగు సీజన్ కాబట్టి కేజీ వీల్స్ ట్రాక్టర్స్ రోడ్ల పై తిరుగేటప్పుడు జాగ్రత్తలు పాటించేలా,కేజీ వీల్స్ ట్రాక్టర్ యజమానులకు,రైతులకు అవగాహన కల్పించాలన్నారు. "మంచి రోడ్లు - అభివృద్ధికి చిహ్నాలు" నినాదం తో ముందుకెళ్లాలనీ..జిల్లా కేంద్రం నుండి గ్రామ స్థాయి వరకు పంచాయతీ రాజ్,రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో ఈ అవగాహన కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డి రోడ్లు భవనాలు శాఖపై ప్రత్యేక బాధ్యతలు ఉంచారని,రాష్ట్ర ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ గేమ్ చేంజర్ రోల్ పోషిస్తున్న నేపథ్యంలో త్వరలో ఆర్ అండ్ బి శాఖకు సంబంధించి రాష్ట్ర స్థాయి సమీక్ష నిర్వహిస్తామని,అధికారులు పూర్తి వివరాలతో సన్నద్ధంగా ఉండాలని మంత్రి సూచించారు.

